05ATP25_05ATP25.qxd 25-10-2025 PM 11:09 Page 1



## ఆధార్ అప్‌డేట్ సెంటర్లను పెంచాలని ఎంఇఒకు వినతి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



ఎంఇఒకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ కోసం అనుమతి ఇచ్చిన ఆధార్ అప్‌డేట్ సెంటర్లను పెంచాలని, అలాగే ఆధార్ అప్‌డేట్ గడువు తేదీని పెంచాలని బిజెపి మండల అధ్యక్షులు శేషానందరెడ్డి శనివారం ఎంఇఒ నాగ రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆధార్‌లోమార్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఆధార్ అప్‌డెట్ సెంటర్లకు పాఠశాలల్లో అనుమతిచ్చిందని అయితే విద్యార్థులు తమ ఆధార్‌లో మార్పు కోసం ఆ సెంటర్ వద్దకు వెళ్లి వేయి ఉండాల్సి వస్తోందన్నారు. ఆ సెంటర్లలో సర్వర్ డౌన్ వల్ల రోజు 15 మందికి లేదా తక్కువ మందికి అప్‌డేట్ అవుతోందని కావునా ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆధార్ అప్‌డేట్ సెంటర్లను పెంచడంతో పాటు గడువు పొడిగించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ



విద్యార్థికి నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**యల్లనూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని చిలమకూరు మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు శనివారం యల్లనూరుకు చెందిన దొడ్లో బాబు కుమారుడు దొడ్లో చిన్న, అతని సోదరులు, స్నేహితులు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు కస్తూరిబా బాలికల కళాశాల, యల్లనూరులోని జెడ్‌పి హై స్కూల్, మల్లేపల్లి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్లో చిన్న, హరీష్, హర్ష, ధర్మ, పవన్, మారుతి, అరవింద్, సంతోష్, స్నేహితులు ఎస్.వీరప్రసాద్, కె.ఓబులేష్, సురేంద్ర, వీర నారప్ప, జె. ధన, జె.జగదేక, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



విద్యార్థులతో మాట్లాడుతున్న రాంబాబు

తాడిపత్రి మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం టర్మ్ టు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ ఆహ్వానం మేరకు స్కూల్ కమిటీ చైర్మన్ రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో మౌళిక వసతులను పరిశీలిస్తూ భోజనం వ్యవస్థను పటిష్టం చేయాలని అక్కడి సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి బావి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, రమాదేవి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్‌కు ఎంపికైన సాయిచైతన్య అకాడమి క్రీడాకారిణి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ఈ నెల 23వతేదీన అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఉమెన్స్ కబడ్డీ పోటీల్లో సాయిచైతన్య అకాడమికి చెందిన క్రీడాకారిణి పి.గౌతమి ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ ఆల్ ఇండియా టోర్నమెంట్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా టోర్నమెంట్‌కు ఎంపికైన గౌతమిని కోచ్ లక్ష్మీనరసింహ ప్రత్యేకంగా అభినందించారు.



గౌతమి

## తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వడమే నా లక్ష్యం

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**పెద్దపప్పూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని చాగల్లు రిజర్వాయర్ నుండి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ముందుగా ఆయన పూజల్లో పాల్గొని అనంతరం నీటిని దిగువకు విడుదల చేశారు. అనంతరం గంగపూజలో పాల్గొని జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామన్నారు. చాగల్లు రిజర్వాయర్‌కు ఆశించిన మేరకు నీరు చేరడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం



నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు

**యాడికి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని తలపెట్టినట్లు మండల వైకాపా నాయకులు పేర్కొన్నారు. యాడికి మండల కేంద్రలోని వైకాపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎం.సంజీవరాయుడు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వలన వైద్య విద్యార్థులు చదువుకు, సామాన్య ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడే పరిస్థులు వస్తాయన్నారు. కావున మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 28న తాడిపత్రి పట్టణంలో ర్యాలీ నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వైకాపా ప్రభుత్వంలో మొత్తం 17 మెడికల్ కళాశాలలు నిర్మించారని వాటిని ఈరోజు చంద్రబాబునాయుడు పిపిపి పద్ధతిలో ప్రైవేటికరణ చేయడం ప్రజా ద్రోహ చర్య అని కావున ఈరోజు రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రతిఒక్కరు ఎండగట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్ సంజీవరాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, మండల నాయకులు బ్రహ్మానందరెడ్డి, బాల రమేష్‌బాబు, కొమ్మ ప్రసాద్‌రెడ్డి, రుక్మానందరెడ్డి, చందన వెంకటరామిరెడ్డి, కేశవరెడ్డి, రామకృష్ణరెడ్డి, మోపిరెడ్డి, నారాయణరెడ్డి, పద్మనాభరెడ్డి, రంగస్వామి, గుంత తిరుపతి, చిట్టెంరెడ్డి, బాలరెడ్డి, చిక్కేపల్లి ఆశోక్, నిట్టూరు జయకృష్ణ, వడ్డే రామాంజి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**అమడగూరు. అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వివిధ సమస్యల ఉన్న ప్రజలు 27వ తేదీ సోమవారం కదిరిలోని రెవిన్యూ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే పరిష్కార వేదికలో పాల్గొని సమస్యలను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌కు అర్జీ ద్వారా విన్నవించాలని ఎంపిడిఒ, తహశీల్దార్ తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## ప్రజలకు మంచి జరగాలన్నదే నా ఆలోచన

- పని చేయకపోతే బదిలీపై వెళ్లిపోండి - అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కందికుంట





అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

**కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ప్రజలకు మంచి జరగాలన్నదే నా ఆలోచన అని, అందుకు అనుగుణంగా ప్రతి అధికారి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని, అధికారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. శనివారం పట్టణంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలు సమస్యలపై అధికారుల వద్దకు వచ్చినప్పుడు అధికారులు వారి సమస్యను తగు వినయంగా విని క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తే వారు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని ఉండదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి తమ సమస్యను పరిష్కరిస్తారన్న నమ్మకంతో అధికారుల వద్దకు వస్తారన్నారు. అధికారులు వారి సమస్యను సీరియస్‌గా తీసుకోకపోవడం వల్లే ప్రజలు నిరంతరం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పడుతున్న కష్టం కళ్లకు కనిపిస్తుందన్నారు. నియోజకవర్గంలో సైనికుడు మరణిస్తే ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని ఎమ్మెల్యేగా తాను అధికారులకు సూచిస్తే ఇప్పటి వరకు కుటుంబానికి న్యాయం చేయకపోతే తామందరం పూర్తిగా విఫలమైనట్లే అన్నారు. ఈ నెల 27న ప్రజా ఫిర్యాదుల దినోత్సవం, స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నారని కలెక్టర్ వచ్చినప్పుడు దరఖాస్తులు తీసుకుని కంప్యూటర్‌లో నమోదు చేస్తే తమపని అయిపోయిందని, అధికారులు ఆలోచన చేయడం మానుకోవాలన్నారు. అధికారులతో ఎలా పని చేయించుకోవాలో ప్రజలకు తెలియదని, ప్రతి సమస్య తన వద్దకు తీసుకొస్తారని అధికారులు మనస్సు పెట్టి పని చేయాలన్నారు. కొన్ని సమయాల్లో తాను అధికారులకు పని చేయని పక్షంలో మందలిస్తానని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని నచ్చకపోతే బదిలీపై వెళ్లిపోండని హెచ్చరించారు. 3 నెలల్లో మీ పని తీరు మార్చుకుని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, మ ఉ న్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, విద్యుత్‌శాఖ డిఈ కృష్ణదేవరాయలు, వివిధ మండలాల తహశీల్దారు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నంబులపూలకుంట, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ఈనెల 27న కదిరి పట్టణం ఆర్డీవో కార్యాలయం వద్ద జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు వీరితోపాటు నియోజకవర్గ మండలాల్లో పనిచేస్తున్న అధికారులందరూ హాజరుకానున్నారు. నియోజక వర్గంలోని అన్ని మండలాల్లోనే నెలకొన్నటువంటి ప్రజా సమస్యల మీద అధికారులకు ఫిర్యాదులు అందజేసి పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించినట్లు అధికారులు తెలిపారు.

## రాష్ట్రమంతా పర్యటించి వడ్డెర సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తా

- రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌రావు



వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌రావు

**కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వడ్డెర సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం కదిరి పర్యటనకు వచ్చిన సందర్భంగా చైర్మన్ మల్లెల ఈశ్వర్‌రావుకు ఖాద్రి వడ్డెర సంఘం అధ్యక్షులు డాబా గంగయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని వడ్డెర ఓబన్న విగ్రహానికి చైర్మన్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెర సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. వడ్డెర్లకు ఇచ్చిన రాయితీలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, అశోక్‌కుమార్, బట్రేపల్లి హరి, కద్దర్ వెంకటరమణ, బత్తల వెంకటరమణ, నియోజకవర్గంలోని వడ్డెర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అడవుల రక్షణ-వన్యప్రాణుల సంరక్షణపై క్విజ్ పోటీలు



విద్యార్థికి మొక్కను అందజేస్తున్న అటవీశాఖ అధికారి గుర్రప్ప

**కదిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని వేమన బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అంశంపై ఉపన్యాసాలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి గుర్రప్ప మాట్లాడుతూ.. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు లియాఖతలి మాట్లాడుతూ.. కార్తిక మాసంలో వన మహోత్సవం సందర్భంగా అటవీ శాఖ వారు విద్యార్థులకు అడవులపై అవగాహన, మొక్కల సంరక్షణపై పోటీలు నిర్వహించడం సంతోషించ దగ్గ విషయమని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని దత్తత తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలు పెట్టి వారిని ప్రోత్సహించడం పట్ల మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం హర్షించ దగ్గ విషయమన్నారు. అనంతరం విద్యార్థులకు అటవీ క్షేత్ర అధికారి గుర్రప్ప చేతులు మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ప్రతీప్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి దామోదర్, అటవీ బీట్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షర్ఫుద్దీన్ దర్గాకు లక్ష రూపాయలు విరాళం



విరాళాన్ని అందచేస్తున్న మండల కన్వీనర్ డీకే బాబు

**తలుపుల, అక్టోబర్25, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కుమ్మరపేటలో వెలసిన షర్ఫుద్దీన్ బాబా దర్గాకు వైసిపి మండల కన్వీనర్ (డీకే బాబు) కృష్ణారెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. దర్గా కమిటీ సభ్యులు దర్గా అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలని డీకే బాబుకు తెలపగా తక్షణమే ఆయన స్పందించి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. తలుపుల ఉప సర్పంచ్ గా ఉన్నటువంటి డీకే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయంగా అందజేసినట్లు తెలిపారు. నూతనంగా వైసిపి మండల కన్వీనర్ గా ఎన్నికైన వెంటనే దర్గా అభివృద్ధికి విరాళాన్ని అందజేయడంతో కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు అన్ని సంక్షేమ పథకాలు మంజూరు చేసి గుర్తింపునివ్వాలి

-ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్



మాట్లాడుతున్న మల్లెల ఈశ్వర్

**అమడగూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

వడ్డెర్లకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గుర్తింపునివ్వాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఆయన అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్తులు అనేక మంది నిరుపేదలుగా ఉన్నారని వీరికి రాయల్టీలో మినహాయింపు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్నారు. వడ్డెర్ల సమస్యలను రాష్ట్ర నాయకులను కలిసి నిరుపేద వడ్డెర కులస్తులకు లోన్లు మంజూరు చేసి దారి చూపించాలని ప్రస్తావిస్తామన్నారు. సత్యసాయి జిల్లాలో చాలామంది వడ్డెర్లు నిరుపేదలుగా ఉంటూ పగలంతా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వడ్డెర్లకు రాయల్టీని పూర్తిగా మినహాయించాలని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఎన్నెన్నో హామీలు ఇస్తున్నారే కానీ వడ్డెర కులస్తులు పగలంతా పనిచేస్తే 400 రూపాయలు మాత్రమే కూలి వస్తుందని ఈ ప్రభుత్వాలు నిరుపేద వడ్డెర్లకు ఎలా న్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణం కమిటీ చైర్మన్ వల్లీపి అంగడి అమర్నాథ్, బొట్టు సుధాకర్, వడ్డెర రాష్ట్ర డైరెక్టర్లు భాస్కర్, శ్రీనివాసులు, వలిపి కిష్టప్ప, బి.కొత్తపల్లి పిఆర్ రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, టైలర్ జయరాం, టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి రామచంద్ర, వల్లీపి రామచంద్ర, లక్ష్మన్న, ప్రసాదు, ఇసి శ్రీనివాసులు, జయప్ప, వడ్డెర కులస్తులు, భారీ సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ మండల స్థాయి పోటీలు ప్రారంభం




కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్ఎం

**యాడికి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాపోటీలను శనివారంనస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పాఠశాల ప్రపధానోపాధ్యాయులు కె.సీతారామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలకు హాజరైన క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయి అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలురు. బాలికలకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో దాదాపు 125 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## టిడిపిలోనే వడ్డెర్లకు గుర్తింపు

- రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మెన్ మల్లె ఈశ్వర్‌కు స్వాగతం పలికిన వడ్డెర్లు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ మల్లే ఈశ్వర్

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీలోనే వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించి గుర్తిస్తోందని రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మల్లె ఈశ్వర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఐటిఐ సమీపంలోని నాలుగువరుసల రహదారి వద్ద వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర్లు చైర్మెన్ మల్లే ఈశ్వర్‌కు ఘనస్వాగతం పలికారు. శాలువలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అక్టోబర్ 26 మల్లె ఈశ్వర్ జన మ్మదినం కావటంతో కేక్ కోయించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మల్లె ఈశ్వర్ మాట్లాడుతూ.... వడ్డెర్ల ఆరాధ్యుడు, బ్రిటిష్ పాలకుల సింహస్వప్నం వడ్డె ఓబన్న జయంతి జనవరి 11ను రాష్ట్ర పండుగగా గుర్తించి కూటమి ప్రభుత్వం వడ్డెర్లను గుర్తించిందన్నారు. మైనింగ్ లీజుల్లో వడ్డెర్లకు 15 శాతం కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం వడ్డెర్లు అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పాటునిస్తోందన్నారు. ఎస్టీ సాధన మన ఆశయం అని వాటిని సాధించుకునేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. వడ్డెర్లకు ఎటువంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. ఇంతటి ఘనస్వాగతం పలికిన వడ్డెర సోదరసోదరీమణులకు అభినందనలు తెలియచేసుకుంటున్నానన్నారు. మండల వడ్డెర సేవా సంఘం అధ్యక్షుడు ఇడగుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చంద్ర, ఉపాధ్యక్షుడు చన్నకేశవులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మస్తానమ్మ, కోశాధికారి ఆవుల గంగులప్ప, అడ్వజర్లు బిజెపి వీరాంజినేయులు, కుంచెపు శ్రీనివాసులు, ఎంపీటిసి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కుంచెపు ఆంజనేయులు, ఆర్టీసి డ్రైవర్ చంద్ర, వెంకటనారాయణ, నాగరాజు, విజయ్‌కుమార్, వెంటేష్, రామచంద్ర, రంగనాయకులు, వెంకటనారాయణ, దామోదర్, వెంకటేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీరామ్ రాజకీయ అజ్ఞాని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

- బాధితులు రాలేదు, బాధ్యులు రాలేదంటున్నాడు
- తను ఎమ్మెల్యే పరిటాల సునితను ఉద్దేశించి మాట్లాడా
- పన్నాగం పారలేదని పరిటాల శ్రీరామ్ ఈరోజు వచ్చాడు
- కోట్లు వసూళ్లు చేద్దామనే ఆలోచనతో వస్తే తస్మాత్ జాగ్రత్త

**అనంతపురం రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

పరిటాల శ్రీరామ్ రాజకీయ అజ్ఞాని. మా వద్దకు ప్రజలు రావడం లేదని చెబుతున్నాడు. అంటే పరిటాల సునితను ఎవరూ నమ్మడం లేదనేది ఆయన సెలవిచ్చుకుంటున్నాడు అని రాప్తాడు మాజి ఎంఎల్ఏ, వైఎస్సార్‌సిపి సమ న్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం జిల్లా వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం నగర శివారులోని పాపంపేటలోని 932 ఎకరాల భూకబ్జా గురించి రాష్ట్రమంతా నివ్వెర పోతూ చర్చించుకుంటోంది. ఇక్కడి కొన్ని వేల ఇళ్లు ఏర్పడ్డాయి. కాలనీలు కాలనీలుగా వెలిశాయి. ఎకరం రూ. 10-20 కోట్లు చేసే ప్రాంతమది. పరిటాల సమీప బంధువులు 296 ఎకరాలను జీపీఏ, 20 ఎకరాలు రిజిస్టర్ జీపీఏ చేయించుకున్నారు. 296 ఎకరాల్లో 176 ఎకరాలకు మండల సర్వేయర్ పొజిషన్ సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. మా ఇంటివద్దకు బాధితులు రాలేదు, బాధ్యులు రాలేదని పరిటాల శ్రీరామ్ అంటున్నారు. మరి మీరెందుకు ఉన్నారు. సంక నాకడానికాఎంత కష్టం వచ్చినా మిమ్మల్ని నమ్మి ప్రజలు మీవద్దకు రావడం లేదు. గతంలోనూ పాపంపేట పొలం 106 సర్వే నంబరులో 14 మంది ఇళ్లను మీరే కూల్చేశారని ప్రజలు నమ్ముతున్నారు. ఆరోజు కూడా పరిటాల శ్రీరామ్ ఇదే డైలాగ్ కొట్టాడు. మీ ఇంటి మీద చేయిపడితే మా ఇంటిమీద పడినట్లే నేను భావిస్తానని ఆ 14 మందికి భరోసా ఇచ్చాడు. ఆర్డీఓ, డీఎస్పీ, తహశీల్దార్ దగ్గరుండి కూల్చివేయించారు. మీ మద్దతు లేకపోతే ఒక డీఎస్పీ అక్కడ అడ్డుపడిన రిటైర్డ్ జడ్జిని చొక్కా పట్టుకుని లాక్కునిపోతాడా? నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అదే 106 సర్వే నంబరులోని ఇళ్లలో ఒక ఇటుకపెల్ల కూడా తొలిగించకుండా చేశా. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదు. నువ్వు ద్రోహం చేశావు పరిటాల శ్రీరామ్. రక్తం రుచి మరిగిన పులికి జాలి, దయ, కరుణ ఏమీ ఉండదని పరిటాల సునీతను ఉద్దేశించి మాట్లాడా. పరిటాల సునితకు డబ్బులు మాత్రమే కావాలని మాట్లాడా. నిన్నెవరూ పులి అనలా పిల్లి అనలా పులిరాజా నువ్వగోతికాడాలేవు, బొద్దికాడా లేవు. ఎక్కడో ధర్మవరంలో ఉన్నావు. మా వద్దకు ఎవరూ రావడంలేదనివస్తే సెటిల్‌మెంట్ చేస్తానని చెబుతున్నావు. మీ అమ్మ మొద్దునిద్ర పోతాందో లేదంటే నటిస్తోందోతెలీదు. సంపాదించిన డబ్బు చాల్లేదేమో చెప్పు. మీ కుటుంబం అంతా వచ్చి మీకు ఓట్లు వేసిన ఈ ప్రాంత ప్రజల కాళ్లుపట్టుకుని క్షమాపణలు చెప్పండి. నేలమట్టమైన 14 ఇళ్ల యజమానుల కాళ్లు పట్టుకోండి. ఆ తర్వాత ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టండి. మీరంటే ఈ ప్రాంత ప్రజలకు భయం ఉంది. 14 ఇళ్లను నేలమట్టం చేశారు.ఇప్పుడు మా ఇళ్లకూ అదేగతి పడుతుందేమోనని భయపడుతున్నారు. అంతక ముందు విద్యారణ్యనగర్‌లో 6 కోట్ల దాకా వసూళ్లు చేశారు. ఇప్పుడు అలాగే వసూళ్లు చేస్తారేమోననే భయం ఆ ప్రాంత ప్రజల్లో ఉంది. నువ్వు కాదుశ్రీరామ్.మీ అమ్మను సమాధానంచెప్పమను. నువ్వొచ్చి ఇక్కడపీకేదేమీలేదు. నువ్వెవరో కూడా మాకు తెలీదు. గతంలో ఈ ప్రాంతానికి శాసనసభ్యుడిగా పనిచేసిన బాధ్యతతో, ప్రతిపక్షనాయకుడిగా నేను మాట్లాడు తున్నా. రాచూరి వారసులు 176 ఎకరాల సర్వే చేసేందుకని సర్వేయర్‌కు అర్జీ పెట్టుకున్నారు. జీపీఏ రిజిస్టర్, అన్‌రిజిస్టర్డ్ చేసుకున్న సుభాష్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటచౌదరికి అభ్యంతరాలు అడుగుతూ వాట్సాప్‌లో నోటీసులు జారీ చేశాడు. మాకు అభ్యంతరం లేదని వారు తెలిపారు. వీటి ఆధారంగానే రాచూరి కుటుంబ సభ్యులతో పాటు జీపీఏ చేయించుకున్న ఈ ముగ్గురు పొజిషన్‌లో ఉన్నట్లు సర్వేయర్ సర్టిఫికెట్లు ఇచ్చాడు. దొంగలు దొంగలు ఊళ్లపంచుకున్నట్లు. వ్యవసాయ భూములుగా పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. అక్కడ ఉండేది కాలనీలురా నాయనా. తమరెక్కలకష్టంతోసంపాదించుకున్న సొమ్ముతో స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. మరి ఇది దొంగతనం కాదా మీరు వేయించుకున్న మండల సర్వేయర్ చేసింది కాదా పరిటాల సునిత ఆదేశాలతో లేదంటే ఏ దమ్ముధైర్యంతో చేశాడు. ఏకంగా 176 ఎకరాలకు పొజిషన్ సర్టిఫి కెట్లు ఇస్తాడా అడంగల్ పరిశీలిస్తే అక్కడ ఏపీఐఐసీ, నివాసగృహాలు, రస్తాలు ఉన్నాయి. ప్రజల తరపున అఫడవిట్ ఫైల్ చేయాల్సిన కలెక్టర్ సివిల్ డిస్పూట్‌లోకి వెళ్లమని కోర్టుకు వెళ్లాలని చెబుతున్నాడు. ఈ మాత్రం దానికి కలెక్టర్‌గా నువ్వు ఉండేదిదేనికి.లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు వేలూరు అశోక్ తదితరులు కలెక్టర్‌ను కలిసినప్పుడు తాము ఇందులో జోక్యం చేసుకోమని చెప్పారు. ఏదైనా ఉంటే సివిల్‌కోర్టుకు వెళ్లండి అంటూ సలహా ఇచ్చారు. అయ్యా కలెక్టర్ రాచూరి వెంకటకిరణ్ అనే వ్యక్తి మీమీద కోర్టుకు వెళ్లాడు. అక్కడేమో రాచూరి వెంకట కిరణ్ తరపు న్యాయవాది డ్యూ పొసిజర్ పాలో కావాలంటూ కలెక్టర్‌కు ఉత్తర్వులు ఇవ్వండని అడుగుతున్నాడు. జడ్జి అదేరాసి బంతి కలెక్టర్ కోర్టుకు వస్తేవాళ్లుసిక్సర్‌కొట్టాలనుకుంటున్నారు.నిన్నటి రోజున తహశీల్దార్ జీపీకి రాసిన వాస్తవాలను ముందే ఎందుకు పంపలేదు. ఎందుకు మీరు అఫడవిట్‌లో ఫైల్ చేయలేదు. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని వారి పన్నాగం పారలేదని పరిటాల శ్రీరామ్ ఈరోజు వచ్చాడు. స్థానిక ఎమ్మెల్యేపట్టించు కోకపోవడంతో ఎలా ఉంటుందో 14 ఇళ్లు కూల్చివేత సమయంలోనే ప్రజలకు అర్థమైంది. అందు కోసమే ఎవరూ మీవద్దకు రావడం లేదు. మీరు ఎలాంటి వారో ఈ 18 నెలల్లోనే ప్రజలకు అర్థమైంది. మీ ఆదేశాలతో ఫేక్ పొజిషన్ సర్టిఫికెట్లతో కోర్టును ఆశ్రయించిన రాచూరి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఖాళీ స్థలాలు ఇస్తేచాలు అంటున్నారు. ప్రజలను, కోర్టును తప్పుదారి పట్టించిన మీరు మోసగాళ్లు, మాయగాళ్లు. ఖాళీ స్థలాలున్న వారు సెటిల్‌మెంట్‌కు రావాలని పరిటాల శ్రీరామ్ పిలుస్తున్నాడు. ఒక పెల్ల కూడా ఎవరి ఇంటి నుంచికిందకుపడనివ్వం. సుభాష్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటచౌదరికి ఓపెన్ వార్నింగ్. నెత్తిన రూపాయి పెడితే పావలాకు పోని నాకొడుకులు వేల కోట్ల ఆస్తుల కోసం వస్తారా జనమేమైనా తిక్కోళ్లు అనుకుంటున్నారా? తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చంద్రకుమార్, వైస్ ఎంపీపీ చియ్యేడు కృష్ణారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, మాజీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాదన్న యాదవ్, ఈశ్వరయ్య, పాపంపేట బాధితులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 25-10-2025 PM 11:12 Page 1



## టీడీపీలో చేరిన వైసీపీ పార్టీ ఎంపిటీసీలు



వైసీపీ నుండి టిడిపిలో చేరిన ముగ్గురు ఎంపీటీసీలు.

మడకశిర టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు, మడకశిర నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసిపి పార్టీని విడి శనివారం ఉదయం ముగ్గురు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీలో చేరామని వారు తెలిపారు. వైసీపీ పార్టీకి చెందిన మడకశిర మండల పరిధిలోని ఛత్రం పంచాయతీ, మనూరు పంచాయతీ, వైబి హళ్లి పంచాయితీల కు సంబంధించిన వైసీపీ పార్టీ నుండి ముగ్గురు ఎంపీటీసీలు హనుమంత రాయప్ప, సునీతమ్మ, రంగనాథ్ లు రాష్ట్ర తెదేప ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పు కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వైసీపీ నుండి వచ్చిన ముగ్గురు ఎంపీటీసీ లకు టిడిపి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముగ్గురు ఎంపీటీసీలతో పాటు వైసిపి పార్టీ నుండి మరో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. మడకశిర నియోజకవర్గంలో వైసిపి పార్టీను వీడి ఎతెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ మెంబర్ డాక్టర్ కృష్ణమూర్తి, వెంకట శివారెడ్డి, హనుమంతురాయప్ప, కిష్టప్ప, వెంకటాద్రి, శ్రీనివాస్, రామచంద్ర, రవీంద్ర రెడ్డి, ముత్యాలప్ప, మారుతీ రెడ్డి, తిమ్మరాజు, లక్ష్మీపతి, నారాయణ, శ్రీనాథ్, మూర్తి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సంవృద్ధి ప్రదర్శనకు పేరూరు చిత్రకళ ఉపాధ్యాయుడి ఎంపిక

రామగిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సిఈఆర్‌టి సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడికేషన్ అనే అంశంపై నిర్వహించిన సంవృద్ధి పోటీలలో పేరూరు గురుకుల పాఠశాల చిత్ర కళ ఉపాధ్యాయుడు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ నెల 23, 24 తేదీలలో విజయవాడలో జరిగిన పోటీలలో పేరూరు చిత్ర కళ ఉపాధ్యాయుడు శ్రీరాములుతోపాటు పూలమతి గ్రామ జిల్లా పరిషత్ ఉపాధ్యాయురాలు మెరిసిరాణి సంయుక్తంగా ప్రదర్శించిన అంశానికి రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి వచ్చింది. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. నవంబర్‌లో జాతీయ స్థాయిలో న్యూ ఢిల్లీలో ప్రదర్శించబోతారన్నారు. ఎంపికైన ఉపాధ్యాయున్ని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



బహుమతిని అందుకుంటున్న పేరూరు చిత్రకళ ఉపాధ్యాయుడు

## కారు-లారీ ఢీ కొని మహేష్ అనే వ్యక్తి మృతి

**- వారం రోజుల క్రితం మంత్రాలం నుంచి కారులో వస్తుండగా లారీ ఢీ కొంది - ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహేష్ మృతి చెందాడు**



మృతి చెందిన మహేష్ (ఫైల్‌ఫోటో)

అగళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

అగళిమండలం ఎంఎం పాళ్యం గ్రామానికి చెందిన మహేష్(48) వారం రోజుల క్రితం మంత్రాలయం నుంచి కారులో వస్తుండగా కర్ణాటక రాష్ట్రం హిరియూరు వద్ద లారీ ఢీ కొట్టడంతో కోమాలోకి వెళ్లాడు. ఆసుపత్రిలో వారం రోజుల చికిత్స అనంతరం మృత్యు ఒడిలోకి జారుకున్నారు. మృతుడు మహేష్‌కు భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి సత్యప్ప జూనియర్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ పొందారు. కొడుకు మహేష్ మృతితో తండ్రితోపాటు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుడు మహేష్ కర్ణాటక రాష్ట్రం శిరలో పెళ్లి చేసుకుని శిరలో ఉంటున్నాడు. తను అగళి మండల వాసి.

## ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో డిప్లమో చదువుతున్న తనూజ్ అక్కడికక్కడే మృతి

**- వెనుక కూర్చున్న అక్షి పరిస్థితి విషమం.. దవనగెరి ఆసుపత్రికి తరలింపు**

అగళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొమ్మాసనపల్లి గ్రామానికి చెందిన పూజారి అనిత-చంద్రప్పల కుమారుడు తనూజ్ పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలుఇలాఉన్నాయి. మృతుడు తనూజ్, మరో స్నేహితుడు అక్షి పెళ్లి పత్రికలు పంచ డారికి ద్విచక్ర వాహనంలో బొమ్మాసనపల్లి నుంచి కర్ణాటక రాష్ట్రం హిరియూరు వద్ద వెళ్తుండగాలారీఢీకొట్టడంతో తనూజ్ అక్కడికక్కడే మృతిచెందాడు. తనూజ్ తుమకూరు జిల్లా మధుగిరిలో డిప్లమో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో తనూజ్ అక్కడికక్కడే మృతి చెందగా జతలో ఉన్న అక్షి తీవ్ర రక్తగాయాలై కోమాలోకి వెళ్లాడు. అక్షిని మెరుగైన చికిత్స కోసం దవనగెరి ఆసుపత్రికి తరలించారు. అతనిపరిస్థితి విషమంగాఉందని గ్రామస్తులుతెలిపారు. శుభకార్యం పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లి ఇలా అకాలంగా మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. అక్షిది బొమ్మాసనపల్లి పక్కలోని ఆర్‌జిపల్లి గ్రామం. ఈప్రమాదంలో మృతి చెందిన తనూజ్ విషమ పరిస్థితిలోఉన్న అక్షిని తలుచుకుని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.



ప్రమాదంలో మృతి చెందిన తనూజ్

## 27న మండల స్పోర్ట్స్ మీట్



వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఈ నెల 27న సోమవారం మండల స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు రామగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, కోఆర్డినేటర్ విజయలక్ష్మిలు తెలిపారు. శనివారం రామగిరి ఉన్నత పాఠశాలలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా సోమవారం నిర్వహించే మండల స్పోర్ట్స్ మీట్‌లో అండర్-14, 17 సంబంధించిన బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షెటిల్, యోగ, చెస్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో మండల స్థాయి జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన జట్టు డివిజన్ స్థాయిలో పాల్గొంటాయన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

## జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలి

వజ్రకరూరు అక్టోబర్ 25 ప్రభాత వార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో విమల

క్యాప్ కార్డు కలిగిన ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలి ఈ కేవైసీ చేయించు కోవాలని ఏపీవో విమల తెలిపారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో శనివారం ఎంపీపీ దేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావనిర్వహించారు. ఈకేవైసీ చేయించుకున్న కూలీలకు మాత్రమే పనులు కల్పిస్తామని ఏపీవో తెలిపారు. 14 రకాల పంటలను ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పిస్తోందన్నారు. చేసుకోవాలని సభ్యులకు అవి సూచించారు. గ్రామాలలో నీటిఎద్దడిని నివారించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టినట్లు ఆర్ డ బ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్ తెలిపారు. పల్లె పండుగ 2.0 లో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు పంచాయతీరాజ్ ఏఈ మణిభూషణ్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పాలను మరిగించకుండానే పచ్చిపాలిస్తుండడంతో వాటిని తాగకుండా పిల్లలు పారేస్తున్నారు అని, సమయ పాడలన పాటించడం లేదని మండల అధ్యక్షురాలు దేవి ఐసిడిఎస్ సూపర్వైజర్ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు వారి సాధించిన ప్రగతిని సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుశీల రాణి, ఎంపీడీవో శివాజీ రెడ్డి, సర్పంచులు మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 27న అంబేద్కర్, జగజ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి

అమరాపురం అక్టోబర్ 25 ప్రభాతవార్త



సమావేశమైన టిడిపి నాయకుల దృశ్యం

మడకశిర నియోజక వర్గంలోని బేగార్లపల్లి గ్రామం నందు ఈనెల 27న సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతోపాటు 15 మంది ఎమ్మెల్యేల సమక్షంలో జరిగేఅంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజులు కోరారు. ఈ కార్యక్రమం లో మండల క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, మండల క్లస్టర్ కోకన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, తెలుగు యువత పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రఘు, డైరెక్టర్ దాదా పీర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సర్పంచులు లోకేష్, ధనుంజయ, డీలర్లు రమేష్, నాగరాజు, సీనియర్ నాయకులు ప్రకాష్ చన్నబసప్ప, వీరన్న, మాజీ డీలర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, రామకృష్ణ ,ఎంజారప్ప మరియు సీనియర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విరుపసముద్రం రోడ్డును పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు

**తాత్కాలిక మరమ్మతుకు ఆదేశం**

అమరాపురం అక్టోబర్ 25 ప్రభాతవార్త



రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రం నుండి విరుపసముద్రం కర్ణాటక బోర్డర్ వరకు పనులు జరగక ఆగిపోయిన రోడ్డు పనులను ఆర్ అండ్ బి సూపరిండెంట్ ఇంజనీర్ మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవయ్య లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాత్కాలికంగా రోడ్డు మరమ్మతు పనులు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని. ఆర్ అండ్ బి డి ఈలక్ష్మీనారాయణ, ఆర్ అండ్ బి ఏఈ నరసింహమూర్తి లను ఎస్ ఈ ఆదేశించారు. గత వైకాపాప్రభుత్వంలో నేషనల్ డెవలప్మెంట్ బ్యాంక్ ద్వారా 70 శాతము, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 30 శాతము నిధుల ద్వారా అమరాపురం నుండి వీరపసముద్రం కర్ణాటక బార్డర్ వరకు 24 కోట్ల నిధులను రోడ్డు పనులకు మంజూరు చేసింది. సంబంధిత గుత్తేదారు రోడ్డు పనులు ప్రారంభించగా నిధులు రాని కారణంగా రోడ్డు పనులను సంబంధిత గుత్తేదారు నిలిపివేసినట్లు, ప్రస్తుతం గతంలో గుత్తేదారు చేయకుండా వదిలేసిన రోడ్డు పనులను టెండర్ ద్వారా పనులు ప్రారంభించడానికి కృషి చేస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు పనులను చేపట్టడానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. గతంలో గుత్తేదారు పనిచేసి వదిలివేసిన పనులలో గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతు పనులు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు రఘు, మండలక్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, మాజీ ఎంపిటీసీ చంద్రప్ప, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, పంచాయతీ కన్వీనర్ నాగరాజు, సర్పంచ్ ధనుంజయ , మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి కాన్విట్యూషన్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

కొత్తచెరువు అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండల మండల స్థాయి కాన్స్టిట్యూషన్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 26వ తేదీ నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవం మరియు స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణ నీ పురస్కరించుకొని శనివారం కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన , వక్తృత్వ, క్విజ్ పోటీలు ఎంఈఓ లు జయచంద్ర సోమశేఖర్ నాయుడు హెచ్‌ఎం గోపాల్ ఆధ్వర్యంలో .నిర్వహించారు ఈ సందర్భంగా కొత్తచెరువు మండలం లో ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఒక ఎంపీయుపి స్కూల్ చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు ఈ పోటీలు ముఖ్యంగా విద్యార్థులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి పౌరసత్వం ప్రజాస్వామ్యం మరియు పాలన గురించి అవగాహన కల్పించడానికి శాసనసభలో పనిచేసేటప్పుడు ప్రత్యక్ష అనుభవాన్ని అందించడానికి నాయకత్వం, చర్చ మరియు విమర్శాత్మక ఆలోచన ఇతర అంశాలపై 21 శతాబ్దపు పౌరసత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం మరియు స్టూడెంట్స్ అసెంబ్లీ నిర్వహించే ఆలోచనతో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభావంతమైన విద్యార్థులను మండల స్థాయిలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు.. వ్యాసరచన పోటీలు లలో గెలుపొందిన విద్యార్థులు.. జశ్వంత్ రెడ్డి జెడ్పిహెచ్ఎస్ తలమర్ల, బి లాస్య జడ్.పి.హెచ్.ఎస్ తలమర్ల, వై సంతోష్, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ కొత్తచెరువు, వక్తృత్వ పోటీలు లలో.. షణ్ముఖ కుమార్ జడ్పిహెచ్ఎస్ కొత్తచెరువు, బి నిషిత జడ్.పి.హెచ్.ఎస్ తలమర్ల, ఎన్ నీలారెడ్డి జెడ్పిహెచ్ఎస్ చిన్నరాజుపల్లి, పై రెండు పోటీలలో గెలుపొందిన 6 మంది విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. వారిలో గెలుపొందిన విద్యార్థులు. బి నిషిత జడ్.పి.హెచ్.ఎస్ తలమర్ల, బి. లాస్య జడ్.పి.హెచ్.ఎస్ తలమర్ల, షణ్ముఖ కుమార్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ కొత్తచెరువు ఈ కార్యక్రమంలో 8 మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జవాన్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన మంత్రి సవిత

పెనుకొండ అక్టోబర్ 25 ప్రభాతవార్త



జవాన్ భౌతిక కాయంకు నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన శ్యామ్ ప్రసాద్ (42) ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. శనివారం భౌతిక దేహాన్ని స్వగ్రామమైన శెట్టిపల్లికి తీసుకొని రాగా భౌతిక దేహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు సవితనివాళులు అర్పించారు. తదనంతరం ఆమె వీర జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్యాం ప్రసాద్ ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని ఫిరోజ్పూర్ లో పనిచేస్తున్నారు మద్రాస్ రేజిమెంట్ 28 లో పనిచేశారు . ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ స్వాతి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతిరహిత పాలన అందించే దిశగా ఆమ్ ఆద్మీ పార్టీ ముందడుగు...

ధర్మవరం రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు

అవినీతిరహిత పాలన అందించడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ ముందుకు సాగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అషాదుల్లా, జనరల్ సెక్రటరీ అల్లా బకాష్ పేర్కొన్నారు. శనివారం ధర్మవరం పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు అవినీతి రహిత పాలన అందించాలని అటువంటి లక్షణముతో పార్టీ వ్యవస్థాపకుడు కేజ్రీవాల్ పార్టీని స్థాపించారన్నారు. ఆయన చేసినటువంటి సేవ కార్యక్రమాల వల్ల ఢిల్లీలో రెండుసార్లు పరిపాలన కొనసాగించాలని తెలిపారు. ఏ విధంగా పంజాబ్ రాష్ట్రంలో కూడా ఆఫ్ ఆద్మీ పార్టీ పరిపాలన చేస్తుందన్నారు వీటితో పాటు గోవా రాష్ట్రంలో ముగ్గురు ఎమ్మెల్యేలు, గుజరాత్లో 6 మంది ఎమ్మెల్యేలు గెలిపించారన్నారు. ఢిల్లీలో పరిపాలన మారినా అనంతరం ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నట్లు వివరించారు. కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు ఉచిత బస్సు, తాగునీరు, విద్యాభివృద్ధి వంటి కార్యక్రమాల్లో చేస్తూ ప్రజల మన్నన పొందాడన్నారు. భవిష్యత్తులో ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులు నిలుపుతామని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ఆఫ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడిగా హరికృష్ణ కుమారుడు ఏకగ్రీవంగా ఎంపిక చేసామన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ విజయాన్ని కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కర్ణాటక నాగేపల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

బుక్కపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త





రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి నందు బుక్కపట్నం శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వరుసగా నాలుగవ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థినీ విద్యార్థులు పచ్చదనం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రత్యేక ర్యాలీ నిర్వహించడంతోపాటు రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటారు. ఆ గ్రామంలో ఉండే ప్రజలతో కలిసి వారంలో ఒక రోజును డ్రై డే నీ నిర్ణయించుకొని ఆ రోజున ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలని, తద్వారా సీజనల్ వ్యాధులు విషజ్వరాలు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని విద్యార్థిని విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.ఓబులేసు, నాగేంద్ర, శంకర తదితరులు పాల్గొన్నారు.

## విరిగిపోయిన స్తంభం స్థానంలో కొత్తస్తంభం ఏర్పాటు



నూతన స్తంబాన్ని ఏర్పాటుచేస్తున్న విద్యుత్ సిబ్బంది

ధర్మవరం, అక్టోబరు 25 ప్రభాతవార్త

పట్టణంలోని పీఆర్టీ వీధిలో గత 30 ఏళ్ల నుంచి విద్యుత్ స్తంభం విరిగిపోయింది. దీంతో టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, నాయకులు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ దృష్టికితీసుకెళ్లారు. దీంతో పరిటాలశ్రీరామ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి విరిగిపోయిన స్తంభం స్థానంలో కొత్త స్తంబాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. లేకపోతే స్థానికులు ఇబ్బందులు పడతారని తెలియజేశారు. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందిని పంపి విరిగిపోయిన స్తంభం స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటుచేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ రాళ్లపల్లిషరీఫ్, నాయకులు మాధవరెడ్డి, సీబీఎన్ రామకృష్ణ, అనిల్.ఐ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మండల సురేశ్ బాబు, ఐ టీడీపీ ధర్మవరం పట్టణ అధ్యక్షులు చెలిమి శివరాం, నాగేంద్రగౌడ్, బత్తలగంగాదర్, చిన్న పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఘన సన్మానం

సోమందేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ఆర్యవైశ్యుల జర్నలిస్టులకు సన్మానం

రాష్ట్ర ఆర్యవైశ్యుల వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో విజయవాడలో ఆర్యవైశ్య రాష్ట్ర జర్నలిస్టులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా సత్యసాయి జిల్లా తరఫునుండి సోమందేపల్లికి చెందిన గూండా రాఘవేంద్ర కుమార్ కి జిల్లా ఉత్తమ రిపోర్టర్గా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండు రాజేష్ శైవ క్షేత్రం శివ సాయి స్వామీజీ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, జగజీవన్ రామ్‌ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయండి

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



నాయకులు,కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం టిడిపి నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ :ఈనెల 27 వ తేదీన బేగార్లపల్లి లో బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి 15 మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, వక్కలిగ చెర్మెన్ లక్ష్మీ నారాయణ, జెడ్పిటిసి ఉమేష్, మైనార్టీ కార్పొరేషన్ నాయకుడు భక్తర్, కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర, రమేష్ విక్రం, శ్రీనివాసులు, హనుమంతు, కన్వీనర్లు నాగరాజు,, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించుకుంటే ప్రమాదాలు తప్పవు..!

**వాహనదారులకు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి సూచన...**

ధర్మవరం రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీవో రాణి

కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు సంఘటనను దృష్టిలో ఉంచుకొని రవాణా శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అన్ని అనుమతులు ఉన్న వాహనాలు మాత్రమే రోడ్లపై తిరగాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రయాణికులను సురక్షితంగా తీసుకెళ్లాలంటే తప్పనిసరిగా మోటార్ వెహికల్ అధికారులు నిబంధనలు పాటించాలన్నారు. రికార్డులు లేకుండా తిరిగే వాహనాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బస్సులో అత్యవసర డోర్ ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా హ్యామర్ అందుబాటులో ఉంచాలన్నారు. మంటలు చెలరేగినప్పుడు వాటి నార్పడానికి సిలిండర్ లో ఉండటంవల్ల మంటలార్పి ప్రాణాపాయ పరిస్థితులు తప్పించడానికి దోహదపడతాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు హెచ్చరించారు. ప్రైవేట్ బస్సులకు డ్రైవర్ ఒక్కరే కాకుండా క్లీనర్ ని కూడా పెట్టాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సులు కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. నియమ నిబంధనలో పాటించని వాహనాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వాటికి జరిమానా విధిస్తున్నామని చెప్పారు. ప్రమాదాలు నివారణకు వాహన చోదకుల తగిన జాగ్రత్తలు పాటించాలని ఆమె తెలిపారు

## డిప్యూటేషన్ పద్ధతిలో టీచింగ్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకోండి

బుక్కపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డిఐఈటి) బుక్కపట్నం యందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను డిప్యూటేషన్ (ఫారిన్ సర్వీసు) ద్వారా భర్తీ చేయడం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ కె.రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటన లో తెలిపారు. 202526 విద్యాసంవత్సరం కొరకు, ప్రభుత్వ/జిల్లా పరిషత్/ మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత గల స్కూల్ అసిస్టెంట్లు తమ దరఖాస్తులనువ 2310 2025 నుండి 29102025 వరకు LEAP app ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు వీలు కల్పించబడినదన్నారు. కావున అభ్యర్థులు LEAP app ద్వారానే దరఖాస్తుకొని ఫిజికల్ అప్లికేషన్ మరియు అర్హతకు సంబంధించిన ధృవ పత్రాలను జిల్లా విద్యా శాఖ కార్యాలయం అనంతపురం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో గాని లేదా డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డిఐఈటి) బుక్కపట్నం యందు గాని 29102025 గడువు లోపల దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరారు. LEAP app ద్వారా దరఖాస్తు చేయని వారి దరఖాస్తులు పరిగణించబడవనీ, తిరస్కరించటం జరుగుతుందన్నారు. అలాగే గతంలో డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డిఐఈటి) బుక్కపట్నం యందు డిప్యూటేషన్ పై పనిచేసిన అభ్యర్థుల దరఖాస్తులు పరిగణించబడవనీ తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు 29102025 గడువు లోపల దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలో ని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినర సింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావ సునామ సంవత్సరం కర్తీక చవితి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగాతీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకుపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

## నవంబర్ 5 లోపు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

అమరాపురం అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో అర్హత ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఇండ్ల కొరకు తమ గ్రామ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ సహాయకులు లేదా డిజిటల్ సహాయకులను సంప్రదించి ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఇన్చార్జి మండల పరిషత్ అధికారి విశ్వేశ్వర ఆరాధ్య తెలిపారు. సత్య సాయి జిల్లా కలెక్టర్ మరియు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఉత్తర్వుల మేరకుఇదివరకే దరఖాస్తు చేసుకున్న ఇండ్ల లబ్ధిదారులు కాకుండా కొత్తగా దరఖాస్తు చేసుకోలేని లబ్ధిదారులు మాత్రమే నవంబర్ 5 లోపు ఆన్లైన్ ద్వారా రేషన్ కార్డు, మరియు రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు మరియు ఉపాధి హామీ జాబ్ కార్డు బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలతో సంప్రదించాలని ఆయన కోరారు.

09ATP27_09ATP27.qxd 25-10-2025 PM 11:12 Page 1



## ఎక్సైజ్ సురక్షయాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరగాలి


ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి తెలియజేస్తున్న ఎక్సైజ్ అధికారులు

ధర్మవరంటౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త

ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు నిర్వహించాలని, అదేవిధంగా ప్రజలకు ఈ యాప్ గురించి అవగాహన కల్పించాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ధర్మవరం సీఐ చంద్రమణి తెలిపారు. అనంతపురం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తనిఖీల్లో భాగంగా అందజేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఏ విధంగా పనిచేస్తోందో ధర్మవరంలో మద్యం దుకాణాల వద్ద శనివారం తెలియజేశారు. మద్యం షాపులలో అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. కావున ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు తావివ్వకుండా మద్యం అమ్మకాలు జరపాలన్నారు. ఎక్కడైనా కర్నాటక మద్యం కానీ బెల్టుషాపులు కానీ నాటు సారాయి కానీ ఉంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి తహసీల్దార్

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 25 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం లోని భైరవానితిప్ప ప్రాజెక్ట్ కు ఎగువ కర్ణాటక రాష్ట్రం నందు కురిసినబారి వర్షానికి ప్రాజెక్టు లోనికి అధిక మొత్తములో నీరు చేరుతున్నందువలన ప్రాజెక్ట్ యొక్క రెండు గేట్లు ఎత్తి వేదా వతి నదిలోనికి నీరువిడుద ల చేయడం జరిగినది. కావున ప్రభావితం కాబడే భైరవానితిప్ప, గుండిగానిపల్లి, వేపులపర్తి, అజ్జయ్యదొడ్డి బుడిమేపల్లి, గుడిపల్లి, కన్నేపల్లి, తీటకల్లు, కుర్లగుండ, రుద్రంపల్లి గ్రామ ప్రజలు అప్రమత్తంగా వుండాలని, చిన్న పిల్లలు, వృద్ధులు మరియు పశువులు నది వైపుకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా బ్రహ్మ సముద్రంతహసీల్దార్ అర్‌సుమతి పత్రికా ముఖంగా ప్రజలకుతెలుపడమైనది.

## అంతరకళాశాల కబడ్డీ పోటీలకు ధర్మవరం విద్యార్థిని ఎంపిక

ధర్మవరంటౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త


అంతర కళాశాల కబడ్డీపోటీలకు ఎంపికైన ధర్మవరం విద్యార్థిని

అంతరకళాశాల కబడ్డీ పోటీలకు ధర్మవరం విద్యార్థిని ఉషశ్రీ ఎంపికైనట్టు కబడ్డీకోచ్ పృథ్వీ తెలిపారు. పట్టణంలోని శాం తినగర్ కు చెందిన వేణుగోపాల్, సుప్రజ దంపతుల కుమార్తె ఉష అనంతపురంలోని ఎస్ఎస్ బీ ఎన్ డిగ్రీకళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల 22,23 తేదీలలో అనంతపురంలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో ఉష ప్రతిభ కనబరచి అంతర కళాశాల కబడ్డీ పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 27 నుంచి 31వతేదీ వరకు తమిళనాడులోని వినాయక యూనివర్సిటీలో జరిగే అంతర కళాశాల పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ విద్యార్థిని ఉషను కోచ్ పృథ్వి, ఆర్డీటీ ఏటీఎల్ శ్రీనివాసులు, రాజశేఖర్, అనిల్ లు అభినందించారు.

## అమరాపురం రైతు ఉత్పత్తిదారుల సంస్థ మహాసభ

అమరాపురం అక్టోబర్ 25 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలోని హేమమండల సమాఖ్య కార్యాలయము నందు శనివారం అమరాపురం వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల సంస్థ రెండవ వార్షిక మహాసభ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన లావాదేవీలను మరియు చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మరియు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రత్యేక ప్రణాళికను తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతుసంఘంలో సభ్యులను వాటాదారుల సంఖ్యను పెంచాలని ఎఫ్ పి ఓ సేవలను ప్రతి రైతుకు అందించేలా కృషి చేయాలని బోర్డ్ సభ్యులు తీర్మానం చేశారు.ఈ సందర్భంగా ఎఫ్ఈఓ సిసి దేవరాజ్ సభ్యులకు రైతులకు అందించాల్సిన సేవలతో పాటు పండిన పంటల అమ్మకాల గురించి పలు సూచనలు సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ముత్యాలప్ప, ఎఫ్ పి ఓసిసి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ దేవమ్మ, కార్యదర్శి కళావతి, మండల సమైక్య కార్యదర్శి సుమ,;జనరల్ సిసి లు భాస్కర్, నాగరాజు, వీరేష్, ఎస్ పి ఓ అకౌంటెంట్ కేంచమ్మ, ఎమ్మెస్ అకౌంటెంట్ వరలక్ష్మి, మరియు రైతు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మండల అధ్యక్షుడు డిఎల్

గుడిబండ అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని అన్ని పంచాయతీ లలో నేడు ఆదివారం జరిగే రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు డిఎల్ యంజారేగౌడ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ ప్రజల నుండి కోటి సంతకాల సేకరణను గ్రామ పంచాయతీ ఇంఛార్జులు నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల నుండి కోటి సంతకాల సేకరణను చేపట్టాలని,ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణలో అందరూ పాల్గొందాం

మంత్రి సవితమ్మ చేతుల మీదుగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ


సమావేశంలో మాట్లాడుతున్నా రాష్ట్ర అధ్యక్షులు.

గోరంట్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధులు పోరాట యోధులు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నందు నేడు 26న ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న సందర్భంగా బీసీ సంఘాలు ప్రజలు వడ్డెర కులస్తులు కూటమి నాయకులు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వడ్డే వెంకట్ వడ్డెర సంఘం నాయకులు సహకార సంఘం చైర్మన్ రవి మోహన్ డైరెక్టర్ అమర్ మండల అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో కోరారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, కూలర్ పార్లమెంట్ సభ్యులు వడ్డే మల్లేష్ బాబు, మాజీపార్లమెంట్‌సభ్యులు నిమ్మలకిష్టప్ప, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరయ్య, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, తో పాటు వడ్డెర ప్రముఖులు హాజరవుతారన్నారు, ప్రతి ఒక్కరూ హాజరై వడ్డే ఓపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించిన బి.హాఫీజ్ అహమ్మద్ వలి

-24 కేజీల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



తైక్వాండో పోటీల్లో అత్తుత్యమ ప్రతిభ కనబర్చి బంగారు పతకం అందుకొంటున్న బి.హాఫీజ్ అహమ్మద్ వలి

తైక్వాండో పోటీల్లో ఉరవకొండ పట్టణంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బి.హాఫీజ్ అహమ్మద్ వలి బంగారు పతకం సాధించాడు. జిల్లా కేంద్రం అనంతపురంలోని జయ మనెమ్మ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరుగుతున్న తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో పాల్గొన్న బి.హాఫీజ్ అహమ్మద్ వలి 24 కేజీల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తులసిరామ్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు. తమ కుమారుడు బంగారు పతకం సాధించడంపట్ల అతని తల్లిదండ్రులు వ జ్రకరూరు మండలం పీసీ ప్యాపిలికు చెందిన రజాక్, కుళా ్లయమ్మ దంపతులతోపాటు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌ను సన్మానించిన డిజిటల్ అసిస్టెంట్లు

-ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త


ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌ను సన్మానిస్తున్న సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు

ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌ను మండలంలోని గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులు (డిజిటల్ అసిస్టెంట్లు) శనివారం సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారు ఎంపీడీవోకు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణనాయక్, జూనియర్ అసిస్టెంట్ జావిద్‌భాషా, గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులు (డిజిటల్ అసిస్టెంట్లు) అహమ్మద్, శ్రీకాంత్, నూర్ మహమ్మద్, మహబూబ్‌భాషా, శామీర్, రామచంద్ర, తిప్పేస్వామి, చంద్రకళ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ

-ఉరవకొండలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభం


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు, నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వెంకట్

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్) ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభమైంది. గత 10 సంవత్సరాలుగా ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణా శిబిరం కొనసాగుతుండగా శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కేంద్ర ప్రభుత్వం అందించే నెలకు 1,000 రూపాయలు స్కాలర్‌షిప్‌ను అందుకొంటున్నారని నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వెంకట్ తెలిపారు. శిక్షణ 45 రోజులపాటు కొనసాగుతుందని శిక్షణ పొందాలనే ఆకస్తిగల విద్యార్థులు ఎవరైనా ఉంటే మొబైల్ నంబర్ 99643 98250కు సంప్రదించాలని ఆయన సూచించారు. అనుభవజ్ఞులైన 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఉదయం గంటపాటు, సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు పరీక్షల శిక్షణతోపాటు విలువలు, ఆరోగ్యం కోసం యోగా, క్రీడల్లో శిక్షణ ఇస్తారని ఆయన వివరించారు. శిక్షణ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

## వైఎస్సార్ విద్యార్థి విభాగం రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా వై.ప్రణయ్‌రెడ్డి

-ఉత్తర్వులు వెలువరించిన పార్టీ కేంద్ర కార్యాలయం

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త


వైఎస్సార్ విద్యార్థి విభాగం రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వైఎస్సార్ కడప, కర్నూల్, నంద్యాల, అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా వై.ప్రణయ్‌రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్రంలోని 27 జిల్లాలను ఐదు జోన్లుగా విభజించి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తూ నిర్ణయం తీసుకోగా ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప ్పగించిన బాధ్యతకు న్యాయం చేసేలా నిబద్దతతో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుత్తిలో మండలస్థాయి క్రీడా పోటీలు

గుత్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుండి మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు గేమ్స్ కో ఆర్డినేటర్లు సరోజ, పుష్పరాజ్, శ్యామల తెలిపారు. స్థానిక ఎంఎస్ ఫుట్‌బాల్ గ్రౌండ్ మైదానంలో ఈ నెల 27,28 తేదీల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. అండర్-14, అండర్-17 బాల బాలికలకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. 27న వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, చదరంగం, యోగ, షటిల్ పోటీలు జరుగుతాయన్నారు. 28న అథ్లెటిక్స్, షాట్ పుట్ డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, లాంగ్ రేస్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు స్పందించి విద్యార్థులను క్రీడల్లో భాగస్వాములు చేయాలని వారు కోరారు.

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

ఆర్థికాభివృద్ధి సాధించాలి చట్టాలపై అవగాహన కల్పించుకోవాలి

పరిగి అక్టోబర్ 25 (ప్రభాత వార్త):


ఆర్థిక సహకారం చెక్కులను పంపిణి చేస్తున్న జిల్లా అదనపు జడ్జి

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందు కెళ్లాలన్నారు. శనివారం పరిగి మండల కేంద్రంలో ని ఇండియన్ డిజైన్ గార్మెంట్ పరిశ్రమలు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక సమాజం, కుటుంబం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అందులో మహిళల పాత్ర ఎంతో ప్రముఖంగా ఉంటుందన్నారు. మహిళలపై ఎంతో నమ్మకంతో పారిశ్రామికవేత్తలు విరివిగా అవకాశాలు కల్పిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి సాధించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఇతర వ్యక్తులు చెప్పే ఆకర్షణీయమైన మాటల పట్ల అప్రమత్తంగా మెలగాలన్నారు. అవసరమైన మేరకు మాత్రమే సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు. ఒకవైపు ఆర్థికాభివృద్ధి సాధిస్తూ మరోవైపు కుటుంబాలను చక్కదిద్దుకొంటూ సమపాళ్లలో జీవన ప్రక్రియను సాగించాలన్నారు. ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కల్పించుకుని తరచూ జరిగే సమావేశాల్లో వీటిపై చర్చించాలన్నారు. న్యాయవాదులు వివిధ చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం పరిశ్రమ నిర్వాహకులు మహిళల క్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలు, పరిశ్రమ నిర్వహణ తదితర అంశాలను వివరించారు. ఇందులో భాగంగా ప్రతియేటా తరహాలోనూ పరిశ్రమలో పనిచేసే మహిళల కుటుంబంలోని విద్యార్థులకు అందించే ఆర్థిక సహకారాన్ని 110 మంది విద్యార్థులకు రూ.9 లక్షలలో అదనపు జిల్లా జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేయించారు. అనంతరం న్యాయమూర్తికి పరిశ్రమ లో తయారయ్యే ఉత్పత్తులు, ఎగుమతి, మార్కెటింగ్, నైపుణ్యత తదితర అంశాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సురేష్, సీనియర్ మేనేజర్ శామ్యూల్, న్యాయవాదులు సుదర్శన్, కళావతి, సంతోషి కుమారి, నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 9, 10 పంపుల నుంచి బెలుగుప్ప, శీర్పి చెరువులకు నీరు విడుదల

బెలుగుప్ప, అక్టోబర్ 25 ప్రభాతవార్త


9, 10 పంపుల నుంచి నీటిని విడుదల చేస్తున్న టిడిపి మండల నాయకులు, అధికారులు

బెలుగుప్ప మండల పరిధిలో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి 9, 10 పంపుల ద్వారా బెలుగుప్ప, శీర్పి చెరువులకు టిడిపి నాయకులు శనివారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, ప్రసాద్, రాధకృష్ణ, సునీల్, రామ్మోహన్ చౌదరి, పవన్, అంకంపల్లి శీను, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలోనే గ్రామస్తులు జీవించాలి..!

ధర్మవరం రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

మండల పరిధిలోని సీసీ కొత్తకోట గ్రామంలో రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి దిది కొత్తకోట గ్రామంలో శనివారం గ్రామ సభను నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు గ్రామస్తులతో మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉంటూ గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా చట్ట పరిధిలోని జీవించాలని మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని పేకాటకు దూరంగా ఉంటూ మద్యానికి బానిస కాకూడదని తెలిపారు గ్రామంలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాస్ బిగించుకోవాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారాన్ని అందించాలని ఎస్ ఐ శ్రీనివాసులు గ్రామస్తులకు తెలిపారు.

## మండల ప్రజలకు తహ శీల్దార్ సూచనలు

రొళ్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త:

మండల ప్రజలకు స్థానిక తహశీల్దార్ షేక్షావలి సూచనలు చేశారు. నేటి నుంచి మరో మూడు రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు సూచనలు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల కారణంగా పశువుల , గొర్రెల, మేకల కాపరులు, వ్యవసాయ పనులు చేసే రైతులు రైతు కూలీలు చెట్ల కింద,విద్యుత్ స్తంభాల వద్ద లేదా ఇతర ప్రమాదకర ప్రదేశాలలో ఉండరాదని సాయంకాలం సమయంలో వీలైనంత త్వరగా ఇండ్లకు చేరుకోవాలని అలాగే వృద్ధులు గర్భవతులు బాలింతలు పూరీ గుడిసెలలో ఉండరాదని సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచనలు చేశారు.

## విధి నిర్వహణలో వైద్యుడి నిర్లక్ష్యం

-వైద్యాధికారికి ఫిర్యాదు చేసిన బాధితులు

గుత్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త


వైద్యుడి నిర్లక్ష్యంపై వైద్యాధికారికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో శనివారం సాయంత్రం ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడిన హనుమంతు అనే వ్యక్తిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్య సేవలు అందకపోవటంతో బాధిత కుటుంబీకులు ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. జి.వెంకటాంపల్లి గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి గుత్తి ఆర్ఎస్ నుండి బైక్‌పై వస్తుండగా కుక్క అడ్డు రావడంతో ప్రమాదానికి గురయ్యాడు. అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ వెంకటరమణ నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధితుడి కుటుంబీకులు ఆసుపత్రి ప్రాంగణంలో ఆందోళనకు దిగారు. దాదాపు 50 నిమిషాల పాటు డాక్టర్‌ను ప్రాధేయపడినప్పటికీ స్పందించలేదని బాధితులు వాపోయారు. చివరకు మరో డాక్టర్ బాధితుడికి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో క్షతగాత్రుని కుటుంబీకులు సంబంధిత డాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ వ్యవహారంపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఉరవ'కొండ'ను కమ్మేసిన పొగ మంచు..!

-ఇబ్బందులుపడ్డ వాహనదారులు, మార్నింగ్ వాకర్స్

-వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన ఫలితం

-నాలుగు రోజులుగా పెరుగుతున్న చలి తీవ్రత

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త


పొగ మంచు కమ్ముకోవడంతో కనబడకుండా పోయిన కొండ

ఉరవకొండను శనివారం పొగ మంచు దట్టంగా కమ్మేసింది. తెల్లవారుజాము మోదలు ఉదయం 8 గంటల వరకు కూడా ఎదురుగా ఎవరున్నారో కూడా గుర్తుపట్టలేనంతగా మంచు కమ్మేయడంతో అందరూ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో చలి తీవ్రత సైతం పెరిగింది. ఉరవకొండ పట్టణ నడిబొడ్డులోగల కొండ కనబడనంతగా పొగ మంచు కమ్మేసిన ఫలితంగా మార్నింగ్ వాకర్లు, వాహనదారులు, తెల్లవారుజామున సమయాల్లోనే రోడ్లపైకి వచ్చి ఆకుకూరలు, కూరగాయాలు, పాలు, పండ్లు అమ్మే చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇంటింటికీ తిరిగి వార్తా పత్రికలను చేరవేసే పేపర్ బాయ్స్ చలికి వణుకుతూనే తమ విధులు నిర్వహించాల్సి వచ్చింది. పొగ మంచు కారణంగా ఎదురుగా వస్తున్నది ఏ వాహనమో కూడా గుర్తుపట్టడం కష్టతరమవ్వడంతో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో వాహనదారులు కష్టాలు పడాల్సి వచ్చింది. స్టాళ్లవద్ద జనం గుంపులు గుంపులుగా కనిపించారు. మరో వాయుగుండం ఏర్పడి మరో నాలుగు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో చలి తీవ్రతతోపాటు పొగ మంచు కూడా పెరిగే అవకాశాలు కనబడుతున్నాయి. వాహనదారులు ముఖ్యంగా తెల్లవారుజాము, రాత్రిపూట వేగం తగ్గించుకొని వాహనాలు నడపాలని లేకుంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24 మంది ఎన్‌సీసీ కొత్త కేడెట్ల ఎంపిక

-6వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో ఎంపిక కార్యక్రమం


ఎన్‌సీసీ కేడెట్లుగా ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ తదితరులు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 24 మంది విద్యార్థులను ఎన్‌సీసీ కొత్త కేడెట్లుగా ఎంపిక చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ శనివారం తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, ఎన్‌సీసీ కేడెట్ ఆఫీసర్ బి.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో 6వ ఆంధ్ర బెటాలియన్ అనంతపురం సుబేదార్ కైలాష్ సాహెబ్, సుబేదార్ రాజేష్ పర్యవేక్షణలో లెఫ్టినెంట్ కన్నల్ మోనిష్ శుభ సమగ్ర మార్గదర్శనంలో నియామకాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. 24 మంది విద్యార్థుల్లో ఎస్డీ-15, ఎస్‌డబ్ల్యూ-9 మంది కొత్త కేడెట్లుగా ఎంపిక అయ్యాయని వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవా స్పూర్తితో దేశభక్తిని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వృద్ధుడు మృతి

పరిగి అక్టోబర్ 25 (ప్రభాత వార్త )


మృతుడు తలారి రామన్న

మండల పరిధిలోని సిరేకోలం గ్రామానికి చెందిన తలారి రామన్న (79) చెరువులో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది జమేదార్ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం రాత్రి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు శనివారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి తరలించారు మృతుని కుమారుడు నరసింహామూర్తి వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమేధార్ తెలిపారు.

## భైరవానితిప్ప ప్రాజెక్టులో యువకుడు మృతి

గుమ్మఘట్ట అక్టోబర్ 25 ప్రభాత వార్త


మహమ్మద్ ఫయాజ్ ను వెలికితీసిన మత్స్యకారులు,మహమ్మద్ ఫయాజ్ (ఫైల్ ఫోటో)

భైరవానితిప్ప ప్రాజెక్టు లో ఓ యువకుడు మృతి చెందాడు వివరాలు శనివారం ఉదయం 11 గంటలకు భైరవానితిప్ప ప్రాజెక్ట్ ఆరవ గేటు అర్ధ అడుగు తెరిచారు భైరవానితిప్ప ప్రాజెక్టు కు వచ్చినటువంటి రాయదుర్గం పట్టణానికి చెందిన సనావులా కుమారుడు మహమ్మద్ ఫయాజ్ (20) అనే యువకుడు సుమారు గా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ప్రాజెక్టు నీరు వస్తుండగా అందులో పడి మృతి చెందాడు మత్స్యకారులు వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గుమ్మగట్ట పోలీసులు తెలిపారు

## పోలీస్ పిల్లలకు వక్తృత్వ , వ్యాసరచన పోటీలు

పుట్టపర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త


జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ పిల్లలకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ పిల్లలకు మరియు పోలీస్ సిబ్బందికి వక్తృత్వం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీస్ పిల్లల కోసం "మహిళలు మరియు పిల్లలను లైంగిక దాడుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి "ప్రస్తుత కాలంలో పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర" అనే అంశంపై పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్నవారు తమ ఆలోచనలను స్పష్టంగా, విశ్లేషణాత్మకంగా మరియు ప్రేరణాత్మకంగా వ్యక్తపరిచారు. పోలీస్ పిల్లలు తమ ప్రసంగాలలో మహిళల భద్రత, సామాజిక బాధ్యత, మరియు నైతిక విలువల ప్రాముఖ్యతను చర్చించగా, పోలీస్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పోలీసింగ్‌లో వస్తున్న మార్పులు, సీసీటీవీ సర్వైలెన్స్, సైబర్ క్రైమ్ దర్యాప్తులు, మరియు డిజిటల్ ఆధారిత నేర నియంత్రణ పద్ధతులపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

